# చేదు జీవితానికి ఓ తీపి జ్ఞాపకం

— జీడిగుంట రామచంద్రమూర్తి

"అక్కడే నిలబడ్డావేం?....ఇలా దగ్గరకు రావచ్చు...."

.... .... ....

"నిన్నే!"

.... .... ....

"సిగ్గా?"

.... .... ....

"పోనీ భయమా?"

.... .... ....

"మరీ పల్లెటూరిపిల్లలా అలా సిగ్గుపడటం నాకు నచ్చలేదు!"

.... .... ....

"అయినా ఇది సిగ్గుపడే సమయం కాదు! సిగ్గు విడిచిపెట్టాల్సిన సమయం! మనిద్దరికీ 'లైసెన్సు' యిచ్చేశారు మన పెద్దవాళ్లు...."

.... .... ....

"నువ్వలా తల వంచుకుని నిలబడితే నా కాళ్ళు, మెడా లాగుతున్నాయి... ఇక సిగ్గు చాల్లేకానీ వచ్చేయ్! మళ్లీ తెల్లారి పోగలదు ఆలస్యంచేస్తే....! రావా...? సరే!....మూడంకెలు లెక్కపెడతాను...ఈ లోగా బుద్ధిగా వచ్చేయాలి మరి....ఓకే.... రెడీ....! వన్....టూ....అదీ....! పతి భక్తంటే అలా వుండాలి....అరె........ అదేమిటీ?....అలా పాదాలకు దణ్ణం పెడతా వెందుకూ?"

"మా అమ్మ చెప్పింది!"

"అమ్మలు ఎపుడూ అలాగే చెబుతార.... అయినా అలా పాదాలు పట్టుకోవటం, కంట నీరు పెట్టుకోవటం మీ అమ్మగారి కాలం లో అమల్లో వుండేవేమోకానీ—మన కాలం లో అలాంటివి పనికిరావు....ఉఁ....! లేవా!.... ఇలా కూర్చో!"

"పాలు తీసుకోండి....చల్లారిపోతా యేమో?"

"తియ్యగా వుంటాయా?"

"పంచదార వేసే వుంటారు!"

"ముందు నీ పెదాల తియ్యదనం రుచి చూడాలి! ఆ తరవాతనే పాలయినా, పాయసమైనా!"

"ఛీ....సిగ్గులేదు...."

"చెప్పానుగా! ఇది సిగ్గుపడవలసిన సమయం కాదని-ఏదీ?....నావైపు తిరుగు!-ఉఁ....అబ్బ!-పెదాలు చాలా తియ్యగా వున్నాయి!"

"ఇంక పాలు తాగండి!"

"తాగచ్చులే! ఇంకా చాలా పొద్దుంది!"

"ఇక నిద్రపోరా మరి?"

"మనిద్దర్నీ ఇలా గదిలోకి పంపించింది నిద్రపొమ్మని కాదు....తెలుసా?"

.... .... .... ....

"ఇంకొంచెం దగ్గరగా కూర్చోవచ్చు! నేనేం కొరుక్కు తినెయ్యను!"

"పోనీ లెండి కానీ మినపసున్నైనా తినండి!"

"ఇప్పుడు అలాంటివేమీ తినాలని అనిపించటం లేదు."

.... .... .... ....

"నీకు తినాలని అనిపిస్తూంటే తినచ్చు! తింటావా?"

"వద్దు"

"ఏం?"

"నాకూ తినాలని అనిపించటంలేదు."

"మరి ఏమనిపిస్తోంది?"

"....మీకేమనిపిస్తోందో నాకూ అలాగే అనిపిస్తోంది...."

"అబ్బో! తెలివైనదానివే!"

"మీకంటేమాత్రం కాదులెండి!"

"ఏం?"

"మీరు కథలు రాస్తారటగా?"

"ఎవరు చెప్పారు?"

"మా తమ్ముడికి వాళ్ళ ఫ్రెండెవడో చెప్పాడట!....వాడు నాకు చెప్పాడు."

"ఇదివరకు రెండో మూడో కథలు రాశాను....ఇకనుంచీ బోలెడన్ని రాస్తాను!"

.... .... ....

"ఎలా రాస్తానని అడగవేం?"

"ఉఁ....చెప్పండి!"

"నీ కళ్లల్లోకి చూస్తూంటే—అందమైన ఆ కళ్ళు నాకెన్నో కథలూ, కబుర్లూ చెప్తాయి....అన్నీ రాసేస్తాను!"

"గొప్పే"

"గొప్పకాదు పార్వతీ....నిజం చెబుతున్నాను....నువ్వెంత అందంగా వుంటావో నా కళ్లల్లోకి చూడు....తెలుస్తుంది....! నా మనసు వడుగు....వినిపిస్తుంది!"

"నవ్వుతావెందుకూ?"

"అప్పుడే కథలు చెబుతున్నందుకు...."

"కథలూ కాదు, కల్పనలూ కాదు....మా నాన్న అడిగినంత కట్నం మీ నాన్నగారు ఇచ్చుకోలేమన్నా—నీ అందాన్ని చూసి, నేనే మా వాళ్ళని ఒప్పించాను!"

"మీరూ అందంగానే వున్నారు!"

"అయితే నేను నీకు బాగా నచ్చానన్న మాట!"

"బాగా నచ్చటం ఒకటీ—మామూలుగా నచ్చటం ఒకటీ—అని వేరు వేరుగా వుంటాయా?"

"డెఫినిట్‌లీ!బాగా నచ్చటమంటే పిచ్చిగా నచ్చటం....! 'ప్రేమించిన ప్రియునికోసం సర్వస్వాన్నీ త్యాగంచేసి పారేసి, రాత్రికి రాత్రి అందర్నీ వదిలేసి ఆ ప్రియుడిగాడితో మదరాసు మెయిలెక్కి చెక్కెయ్యటానికి కూడా వెనుకాడకపోవటం' అన్నమాట!"

"అలాగా....! 'మరి మామూలుగా నచ్చటం' అంటే?"

"అంటే—మామూలుగా నచ్చటమే!....పర్లేదులే....ఏదో ఎడ్జెస్టయి పోవచ్చులే.... అయినా సంపాదించుకుంటున్నాడు కదా—నెలకో సినిమా చూపించకపోడు, ఏడాదికో చీర కొనలేకపోడు - అనుకుని తల్లీతండ్రీ ఏదో సంబంధం తెస్తే—దాన్నే ఓకే చేసెయ్యటం!"

"మరయితే నేను మీకు బాగా నచ్చానన్న మాట!"

"చెప్పానుగా పిచ్చిగా నచ్చావని!....

కావాలంటే చూడు ఒట్టేస్తాను!... ”

“....ఛీ....అదేం ఒట్టు?”

“చేతిలో చెయ్యేస్తేనేకాదు!.. పెదాలతో పెదాలపై పెట్టేదీ ఒట్టే!”

“...............”

“నిజం పార్వతీ....నీ కళ్లల్లో కై పుంది. అందుకే ఆ చూపుల్లో అంత మ త్తుంది!.... నీ పెదాల్లో మధువుంది....అందు వాటిలో అంత తీపి!....నీ ఒ ం పుల్లో హాయి లున్నాయి....అందుకే వాటిలో ఆ యలు.... నీ....”

“ఇక చాల్లెండి!....నాకు సిగ్గే గ్తోంది!”

“చూశావా! నిన్ను చూ స్తే క త్వం ఎలా పూరిపోతోందో?”

“మరి మీరు కాలేజీలో దివేటపుడు ఇలాంటి అందమైన అమ్మాయి ్ల ఎపుడూ చూడలేదా?”

“చూసే వుంటాను....కానీ ఆ అందాలు నా కాళ్ళకూ, కళ్ళకూ ఎపుడు బంధాలు వెయ్యలేదు.”

“అబ్బ....మీకు ఉక్కపొయ ్యటంలేదూ? నాకయితే ఒకటే ఉక్కపోతగా ంది.”

“అది ఉక్కపోతకాదు....తా ం! కాసే పుంటే అదే పోతుంది. అయినా మెడనిండా అన్ని నగలు దిగేసుకుంటే చిరాగ్గ వుండదూ? తీసెయ్!”

“అమ్మో....!”

“ఫరవాలేదు....తీసి పక్కన ట్టు. తెల్లవారిన తరువాత మళ్ళీ వేసుకోవ చ్చు....”

.... .... ....

“అలా బల్లమీదపెట్టు!....ఇ డు నీ మెడ ఎంత అందంగా వుందో తెలుసా? ఎంతో అందంగా—విశాలంగా మెరిసి తూ ఇలా ....ఇలా....”

“అబ్బ....ఏదోలా వుంది మీరు అలా రాస్తూంటే!”

“ఎలా వుందీ?”

“మ త్తుగా వుంది!”

“మన గొడవకంటే గలగ మంటూ ఆ గాజుల గొడవ మరీ ఎక్కువ పోయింది. తీసెయ్యకూడదూ వాటిని కూడా? ’

“అమ్మో! గాజులూ, మంగళ సూత్రాలూ, తీయకూడదు!”

“ఫరవాలేదు. బంగారం గ జు ఒక్కటీ వుంచుకుని తక్కిన గాజులు తీసె పె. తర్వాత వేసుకోవచ్చు....”



“....ఊఁ....”

“ఇలా పడుకో....!”

“మ పాలెప్పుడు తాగుతారు?”

“అ బ్బ....! కాసేపు పాల గొడవ మానేద్దూ....ఈ గదిలో ఇలా పట్టె మంచం వేసి-దీనిపై తెల్లదుప్పటీ పరచి-మల్లెపూలు జల్లి అగ వత్తులు వెలిగించి—మనిద్దర్నీ ఈ గదిలోకి పంపి-బయట తలుపులు మూసింది ఎందుకో తెలుసా?”

“ఎందుకో?”

“పాలు తాగటానికి మాత్రం కాదు!”

“కానీ....వేడి చల్లారిపోతుందని....”

“వేడి చల్లారిన తర్వాతనే తాగచ్చు!.... ఈ మల్లెపూలు నలిగినకొద్దీ సువాసన ఎక్కువవుతుందంటారు....నిజమేనా?”

“నాకేం తెలుసు?”

“పోనీ నీకు తెలిసిందేమిటో చెప్పు!”

“నాకేం తెలీదు!”

“మనిద్దర్నీ ఈ గదిలోకి ఎందుకు తోశారో తెలుసా పోనీ?”

“పాలు తాగటానికి కాదని మీరే అన్నారు గా!”

“మ రెందుకంటావ్?”

“ఏమో?....”

“చేతులతో అలా ముఖాన్ని దాచుకుంటే ఇహ నేను ముద్దు పెట్టుకోలేననుకుంటున్నావా?”

“అబ్బ....ఎక్కడపడితే అక్కడేనా?”

“ఆహా!....ముద్దు ఎక్కడ పెట్టుకున్నా ముచ్చటగానే వుంటుంది!”

“చిన్నపిల్లలు ముద్దు ఎక్కడపెట్టినా ముచ్చటగా వుంటుంది కానీ....”

“నీకు పిల్లలంటే ఇష్టమేనా?”

“ఏం? మీ కిష్టంలేదా?”

“నాకు చాలా ఇష్టం పిల్లలంటే!”

“మీకు మగపిల్లలంటే ఇష్టమా? ఆడపిల్లలంటే ఇష్టమా?”

“మగపిల్లలే ఇష్టం!....వీధిలోకెళ్ళి ఆ పనీ యీపనీ చేసిపెడతారు మగపిల్లలయితే.”

“ఆడపిల్లలయితే ఇంట్లో బోలెడన్ని పనులు చేస్తారు....నాకు మాత్రం ఆడపిల్లలంటేనే ఇష్టం!”

“కానీ మనకు ముందు మగపిల్లాడే పుడతాడులే!”

“ఏం? ఆడపిల్ల పుట్టకూడదా?”

“నో!....మళ్ళీ ఏడాది తిరిగొచ్చేసరి దబ్బపండులాంటి పిల్లాడ్ని ఎత్తుకోవాలని ఇందాక మా సీతామాలక్ష్మత్తయ్య ఆశీర్వ

దించిందిగా విన్నూ!"

టక్....టక్....

కళ్ళు మూసుకుని పరవశంతో వింటున్న నారాయణరావుగారు టేప్‌రికార్డరు ఆగిపోయిన శబ్దం విని కళ్ళు తెరచి చూశారు.

"ఆపేశావేం?" ఎదురుగా వున్న పార్వతమ్మను అడిగారు.

ఆవిడ బదులు చెప్పలేదు. ఆవిడ కళ్ళల్లో కన్నీరు మెరుస్తోంది.

"ఏడుస్తున్నావా?" అడిగారు.

"లేదండీ!" చీర చెంగుతో కన్నులు వత్తుకుంది ఆవిడ.

"నాకు తెలుసులే! మనకి పిల్లలు లేరనేగా నీ దిగులు....వన్నేం చెయ్యమంటావ్ చెప్పు! పోనీ ఎవరినయినా ఓ కుర్రాణ్ని దత్తు తీసుకుందామని ఎన్నిసార్లన్నా నువ్వు వినలేదు. ఇప్పుడు విచారించి ఏం లాభం?"

"నాకేం విచారం లేదండీ మీరున్నారు, నాకంతే చాలు....'పూజకొద్దీ పురుషుడూ, పుణ్యంకొద్దీ బిడ్డలూ' అన్నారు. నేను క్రితం జన్మలో మంచి పూజ చేశాను కానీ మంచి పుణ్యం చెయ్యలేదేమో!...."

"పోనీ ఇప్పుడయితే మాత్రం మించిపోయిందేముంది? ఎవరో ఒకర్ని పెంచుకుందాం.... మనల్ని మట్టిచేయటానికయినా కావాలిగా!" నారాయణరావుగారి మాటలు దిగులుగా వున్నాయి.

"ఎక్కడినుంచో ఎవరో తెచ్చి పెంచుకున్నంతమాత్రాన కడుపు తీపి తీరుతుందా?"

"పెంచిన ప్రేమను అంత తక్కువగా అంచనా వెయ్యకు పార్వతీ! శ్రీకృష్ణుడు తన పేగు త్రెంచుకుని పుట్టకపోయినా ఆ నల్లనయ్యను యశోదమ్మ ఎలా పెంచిందో— అతని ఎడబాటుతో ఎంతగా విలపించిందో నువ్వు వినలేదూ?...."

పార్వతమ్మ దీర్ఘంగా నిట్టూర్చింది.

"పోన్లెండి! మీకు నేనున్నాను....నాకు మీరున్నారు. ఇంతకాలం 'అక్కర్లే'దనుకున్న బంధంఇకఇప్పుడుమాత్రంఎందుకూ?"అంది.


"అయినా పెళ్ళనేది ఓ పవిత్రమైన అనుబంధం పార్వతీ! ఏడు జన్మల సంబంధం భార్యా భర్తల మధ్య వుంటుందని హిందూ ధర్మం చెబుతోంది. వేరేచోట పుట్టినా ఎక్కడెక్కడో పెరిగినా పెళ్ళయిన తరువాత— ఇద్దరి అనుభూతులూ ఒక్కటౌతాయట. భగవంతుని సంకల్ప ప్రకారమే వారిద్దరూ తగిన సమయంలో దగ్గరవుతారు....అంతే తప్ప పెళ్ళనేది కేవలం కామాన్ని తీర్చుకోవటానికీ, పిల్లల్ని కనటానికీ మాత్రమే కాదు! పిల్లలు పుట్టారా అదృష్టమే! పుట్టనంత మాత్రాన మన అనుబంధం తెగిపోదుగా?" భార్యకు వూరట కలిగించే ప్రయత్నంలో

"అయినా అందులోకి ఆ మాటలన్నీ ఎలా వచ్చాయని?" సిగ్గూ ఆశ్చర్యమూ ఆవిడ మాటల్లో తొంగి చూశాయి.

"అదంతా పెద్ద కథ"

భర్తవైపు ఆసక్తిగా చూసింది పార్వతమ్మ.

"నేను కాలేజీలో చదివే రోజుల్లో నాకు నలుగురు స్నేహితులు వుండేవారు. ఒకే



నిన్న
పెదవి దాచిన నవ్వు

నేడు
గగనాల కాంతిరేకలు రువ్వు

ఫొటో: ఎ. బి. శంకరశాస్త్రి, వుయ్యూరు.

రూమ్‌లో మేమందరం కలిసి వుండేవాళ్ళం! అప్పట్లో ఇలాంటి టేప్‌రికార్డరు ఒక వింత. ఆ నలుగురిలోనూ ఒకడి మేనమావ విదేశాల్లో ఎక్కడో పని చేస్తూండేవాడు! అతనే ఓ టేప్‌రికార్డరును మా స్నేహితుడికిఇచ్చాడు. మా స్నేహితులంతా కలసి ఆ టేప్‌రికార్డర్‌ను నా చేతికిచ్చి దానిమీద మన మొదటిరాత్రి సంభాషణలన్నీ రికార్డు చెయ్యమన్నారు.... చెయ్యకపోతే ఫ్రెండువి కాదు పొమ్మన్నారు. వాళ్ళ బలవంతం మీద మన మొదటి రాత్రి నువ్వు గదిలోకి రాకముందే, నా సూట్‌కేసు లోంచి దాన్ని తీసి ఓ మూల కనిపించకుండా ఆన్‌చేసి వుంచాను. అందులో ఆనాడు మనం మాట్లాడుకున్నవన్నీ రికార్డయ్యాయి." చెప్పటం ఆపి భార్య కళ్ళల్లోకి చూశారు నారాయణరావుగారు.

"ఛీ....సిగ్గు లేకుండా ఈ మాటలన్నీ మీ స్నేహితుల ముందు వినిపించారన్న మాట."

అన్నారు నారాయణరావుగారు.

"అసలింతకీ ఈ కొంటె పని ఏమిటి?" అంతలోనే ఏదో గుర్తుకు వచ్చినట్టుగా అడిగిందావిడ-టేప్ రికార్డర్ వైపు చూస్తూ.

"మన వివాహ స్వర్ణోత్సవసందర్భంగా నేను నీకు ఇస్తున్న బహుమతి ఇది!" గర్వంగా మెరిశాయి ఆయన కళ్ళు. ముని వేళ్ళతో వెండి మీసాల్ని సవరించుకున్నారు.

"అది సరే! కానీ ఇంత వయసయిపోయాక ఇప్పుడీ వేషాలేమిటీ అని?"

"వేషాలు కాదోయ్! జ్ఞాపకాలు!....వయసులో వున్నప్పుడు వేసేవి వేషాలు....వయసయిపోయాక మిగిలేవి జ్ఞాపకాలు!"

"లేదులే....! వినిపించాలంటే నాకూ సిగ్గేసింది. అందుకే అప్పటికి వాళ్ళతో ఏదో అబద్ధం చెప్పి ఆ టేపుని నేనే దాచేశాను" ఎంతో గర్వంగా చెప్పారు.

"అయితే ఈ టేపు ఇన్నేళ్ళుగా మీ దగ్గరే వుందన్న మాట!"

"ఉంది కానీ మరచిపోయాను కానీ ఆ మధ్య అటకమీద నున్న పుస్తకాల పెట్టెలు సర్దుతూంటే కనిపించింది. తీసి జాగ్రత్త పెట్టాను. ఎలాగా మనం ఏభయ్యో పెళ్ళి రోజు చేసుకుంటాం కదా! ఆనాటికి టేపు రికార్డర్ కొని దీనితోపాటు నీకు బహుమతి ఇవ్వాలని నిశ్చయించుకున్నాను! ఆ ప్రకారమే ఇవాళ దీన్ని నీకు ప్రెజెంట్ చేస్తున్నాను"

"చెప్పద్దూ! ఇందులో మాటలు వింటుంటే ఇంత వయసు వచ్చి కూడా నాకు వచ్చే సిగ్గేసి పోయిందంటే నమ్మండి" ఆ టేప్ రికార్డర్‌ను అందుకుంటూ మెరిసే కళ్ళతో భర్తవైపు చూసింది పార్వతమ్మ.

"అందుకే పార్వతీ...వయసులో మిగిలేవి జ్ఞాపకాలే నన్నాను. జీవిత ప్రయాణంలో మనిద్దరం చివరి మైలురాయి దగ్గరకు వచ్చేశాం. ముందు వెనకలు ఎలాగా తప్పవు. కానీ మనలో ఎవరు ముందో ఎవరు వెనకో ఎవరికీ తెలీదు...."

పార్వతమ్మ భర్త మాటలకు క్షణంసేపు చలించిపోయింది.

"ఈ జన్మకు కడుపు పండని శాపాన్ని ఎలాగా అనుభవించాను. కనీసం మీ చేతుల్లో మీ పాదాల దగ్గర సుమంగళిగా కన్ను మూసే అదృష్టం నాకు కావాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నానండీ" ఆవిడ గొంతు జీర పోయింది.

నారాయణరావు విరక్తిగా నవ్వేశారు.

"పోనీ అలాగే అనుకుందాం.... నువ్వు దాటిపోయాక నేనో, లేదా నేను దాటిపోయాక నువ్వో ఒంటరిగా మిగిలిపోక తప్పదుగా? పిల్లలు కూడా లేని నిస్సారమైన చేదుజీవితానికి అప్పుడు ఇందులో వున్న మాటలే ఓ తీపి జ్ఞాపకంగా మిగిలిపోతాయి పార్వతీ....అంతే!"

తన కళ్ళల్లోకి చిమ్ము కొస్తున్న కన్నీటిని భార్యకు కనిపించనీయకుండా కళ్ళు మూసుకున్నారాయన. ★





For EASE OF MOVEMENTS
QUALITY &
DURABILITY

ROYAL
LUXURY
DELUXE FINE
TIP-TOP

Use Always

BOBBY
COOLEX
VENUS
PYLOT

MK
BANIANS

Tel : " RAJA "

Phones { Office : 338
Resi : 493

MANIKYAM KNITTINGS
BHIMAVARAM ROAD, PALAKOL, W G. Dt.,